


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




•సంపుటి : 4 •సంచిక : 176 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ గురువారం 25 జులై 2024 •పేజీలు : 11 •వెల : 6/-

### రాష్ట్రంలో మరో
## రెండు రోజులు వర్షాలు..

**పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ**



**అక్షరవిజేత హైదరాబాద్ :** తెలంగాణలో గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు.. మరికొన్ని జిల్లాల్లో ముసురు కురుస్తోంది. ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. జలాశయాలు నిండు కుండగా మారాయి. అయితే ఇప్పట్లో వర్షాలు తగ్గేలా కనిపించటం

8 లో

## తెలంగాణపై కేంద్రం వివక్ష..
## 'నీతి ఆయోగ్'ను బహిష్కరిస్తున్నాం

**- సీఎం రేవంత్‌రెడ్డి**




**అక్షరవిజేత తెలంగాణ :** కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన సుదీర్ఘ ప్రసంగంలో కనీసం తెలంగాణ ఊసెత్తలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ పట్ల కేంద్రం వైఖరిని నిరసిస్తూ ఇవాళ ఆసెంబ్లీలో తీర్మానం

8 లో

**మోడీ బడ్జెట్**

# కార్పొరేట్ ఇమ్మీడియెట్ లాభాల పంట!



**అక్షరవిజేత న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీయే 3.0 ప్రభుత్వం తాజాగా ప్రవేశ పెట్టిన బడ్జెట్.. తక్షణ లాభా లను ఎవరికి మోసుకువచ్చింది? ఎవరికి వెను వెంటనే లబ్ధి చేకూర్చింది? అంటే.. బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ ప్రకటన ప్రకారం.. పేదలకు, మధ్యతరగతి వారికి మేలు చేస్తుందని చెప్పారు. దీనిని అందరూ నిజమేనని అనుకున్నారు. కానీ, వాస్తవం వేరు. బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన 24 గంటలు కూడా గడవక ముందే.. ఇది కార్పొరేట్ కంపెనీలకు తక్షణ లాభాలను తెచ్చి పెట్టింది.

ఇదీ ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతున్న చర్చ. కేవలం చర్చ మాత్రమే కాదు. వాస్తవాలు కూడా అలానే ఉన్నాయి. దేశ పారిశ్రామిక దిగ్గజం.. టాటా కంపెనీకి ఈ బడ్జెట్ ఏకంగా.. 24 గంట్లలో 19 వేల కోట్ల రూపాయ ల లాభాలను వండించుకునేలా చేసింది. టాటా కంపెనీ కేవలం వాహన సేవల్లోనే కాకుండా.. బంగారం, వజ్రాల వ్యాపారంలోనూ ఉన్న విషయం తెలిసిందే. బడ్జెట్‌లో సుంకం తగ్గించడంతో ఈ కంపెనీకి 24 గంటల్లోనే 19000 కోట్ల రూపాయల లబ్ధి చూకూరిందని నేరుగా కంపెనీనే ప్రకటించింది.

**ఎలా.. సాధ్యం?**

- బడ్జెట్‌లో బంగారం, వెండిపై దిగుమతి పన్నును 6% తగ్గించారు.
- దీంతో టాటా గ్రూప్‌కు చెందిన

8 లో

## సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తేలేదు..



**లోక్‌సభలో కేంద్రం**

**అక్షరవిజేత న్యూఢిల్లీ:** సింగరేణిని ప్రవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో స్పష్టం చేసింది. ప్రశ్నోత్తరాల సందర్భంగా సింగరేణి ప్రైవేటీకరణపై పెద్దపల్లి ఎంపీ వంశీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి కిషణ్ రెడ్డి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. దేశంలో ఏ బొగ్గుగనినీ ప్రైవేటుపరం చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు. ప్రైవేటీకరణ చేయాలంటే 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర నిర్ణయమే కీలకని చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లోనే ఉందని వెల్లడించారు. ఒడిశాతో చర్చించి సింగరేణికి ఒక గనిని కేటాయించామని తెలిపారు. సింగరేణికి కేంద్రం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**-కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లు వెంటనే రాజీనామా చేయాలి**

**-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సాదు నర్సింగరావు**

**అక్షరవిజేత నర్సంపేట :** చెన్నారావుపేట మండల కేంద్రంలోని మాలమహానాడు ముఖ్యకార్యకర్తల అత్యవసర సమావేశం మండల అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య అధ్యక్ష తన సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి మాల మహా నాడు జిల్లా అధ్యక్షులు సాదు నర్సింగారావు సమావేశంలో మాట్లాడుతూ నిన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ "పేరు గొప్ప ఊరు దిబ్బ" లాగా ఉందన్నారు.నిన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 48 లక్షల 21 వేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు మినహాయిస్తే తెలంగాణతో పాటు మిగిలిన రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా

మిగతా 2 లో



## ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం పూర్తయ్యేదెన్నడూ..?



**ప్రశ్నించిన హరీశ్‌రావు**

**అక్షరవిజేత తెలంగాణ :** ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం ఎప్పుడు పూర్తి చేస్తారు ? అపాయింట్‌మెంట్ డేట్‌ని ఎప్పుడు ప్రకటిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో క్వశ్చన్ అవర్‌లో ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీపై అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇచ్చిన సమాధానాలు ఒకరకంగా చెప్పాలంటే బాధ్యతా రహితంగా, తప్పుదోవ పట్టించేలా ఉన్నాయన్నారు. జాప్యం జరగడానికి గల కారణాలు ఏంటీ? అన్నప్పుడు లేదండీ అన్నారని తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'ప్రభుత్వం

మిగతా 2 లో



## మీకు కేసీఆర్ అవసరం లేదు..
## మేం సరిపోతాం..

**-సీఎం రేవంత్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్..!**

మిగతా 3 లో

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**మొదటి పేజీ తరువాయి**

బాధాకరమని బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం చాలా బాధాకరం బడ్జెట్లో ములుగు గిరిజన యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ మరియు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావన ఊసే లేదన్నారు బడ్జెట్లో తెలంగాణ అనే పదాన్ని వాడలేదని మిత్రపక్ష రాష్ట్రాలైన బీహార్ ఆంధ్రప్రదేశ్ కు భారీగా నిదులిచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని మరిచారని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆత్మగౌరవంపై దెబ్బతీసిందని అయినా బిజెపి ఎంపీలు ఎందుకు మౌనంగా ఉన్నారని చెప్పాలని తెలంగాణ ప్రజలు బిజెపికి ఎనిమిది సీట్లు ఇస్తే కేంద్రం తెలంగాణకు మాత్రం ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు ఇది ముమ్మాటికి కక్షపూరిత రాజకీయమే దానికి కారణమని బిజెపి ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రం పై ప్రేమ లేదని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి బండి సంజయ్ లు రాజీనామా చేయాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు ఆశోద నర్సింగం, ఈద విజయేందర్, భక్కి కుమార స్వామి, కోడి కృష్ణకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఖూనీ అవుతున్న ప్రజాస్వామ్యం : వైఎస్ జగన్



**అక్షరవిజేత న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నదని వైసీపీ అధినేత జగన్ అన్నారు. ఏపీలో అసలు ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 30 మందికిపైగా వైసీపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారన్నారు. ఏపీ ప్రభుత్వ దమణ నీతికి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో పార్టీ ప్రజాప్రతినిధులతో కలిసి ధర్నా చేస్తున్నారు. ఆయనకు యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ మద్దతు పలికారు. దీక్షా శిభిరానికి వచ్చి సంఘీభావం ప్రకటించారు. అంతకుముంద జగన్ మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ గూండాలు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేశారన్నారు. వెయ్యికిపైగా అక్రమ కేసులు పెట్టారని చెప్పారు.

గిట్టనివారి పంటలను కూడా నాశనం చేశారని వెల్లడించారు. వందల ఇండ్లను, గిట్టనివారి పంటలను కూడా ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ హయాంలో ఏనాడూ ఇలాంటి దాడులు, దౌర్జన్యాలను ప్రోత్సహించలేదని స్పష్టం చేశారు. లోకేశ్ రెడ్‌బుక్ పేరుతో హోర్డింగులు పెట్టారని చెప్పారు. తనకు నచ్చనివారిపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని వెల్లడించారు. ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలడి డిమాండ్ చేశారు. మీడియా.. ప్రత్యేకించి జాతీయ మీడియా ఈ విషయాన్ని అందరి దృష్టికి తీసుకెళ్లి ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జియాగూడ అగ్ని ప్రమాదంలో తండ్రీ కూతుర్లు మృతి



**అక్షరవిజేత ,హైదరాబాద్:** హైదరాబాద్ పాతబస్తీ జియాగూడలో తీవ్ర విషాదం చోటుచేసుకున్నది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జియాగూడలోని వెంకటేశ్వరనగర్ ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తండ్రీ కూతుళ్లు మృతిచెందారు. అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఫర్నీచర్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు మంటలను మార్పాలనుకునేలోపే పై అంతస్తులకు వ్యాపించాయి. దీంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు.

పై అంతస్తుల్లో చిక్కుకుపోయిన ఏడు కుటుంబాల వారిని రక్షించారు. అయితే రెండో సఅంతస్తులో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని పోలీసలు ఉస్మానియా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పదేండ్ల బాలిక శివప్రియ మరణించగా, మరికొద్ది సేపటికే ఆమె తండ్రి శ్రీనివాస్ కూడా మరణించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

# కోదాడలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**అక్షరవిజేత కోదాడ :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు కోదాడలో ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణ సమీపాన దుర్గాపురం లో గల మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బొల్లం మల్లయ్య యాదవ్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన యువ నాయకుడు కేటీఆర్ 10 సంవత్సరాలలోనే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపి హైదరాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలంగాణ ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. త్వరలోనే రాష్ట్ర రథసారధి కావాలని కోరుకుంటూ కోదాడ నియోజకవర్గ ప్రజల తరపున వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇంటి ఆవరణలో మొక్కలు నాటారు. పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కుక్కడపు.బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా. కవితా రాధారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ, ముస్లిం మైనార్టీ, కార్మిక విభాగం నాయకులు షేక్.నయీమ్, మామిడి.రామారావు, కర్ల. సుందర్ బాబు, ముత్తవరపు. రమేష్, సాదిక్, సైదులు, నల్ల. భూపాల్ రెడ్డి, మాదాల. ఉపేందర్, షాకీర్, అబ్బూ, అభిదర్ నాయుడు, బాదే. రామారావు ,అంబాల రాంబాబు, కొట్టు షష , తదితరులు పాల్గొన్నారు.



# చిలుకూరులో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




**అక్షరవిజేత కోదాడ :** కోదాడ నియోజకవర్గం చిలుకూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.బొల్లం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన యువ నాయకుడు కేటీఆర్ 10 సంవత్సరాలలోనే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపి హైదరాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలంగాణ ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. త్వరలోనే రాష్ట్ర రథసారధి కావాలని కోరుకుంటూ చిలుకూరు మండల ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి నరసయ్య ,జనార్ధన్, అన్నపూర్ణ, అంబాల వెంకటి, అంబాల రాంబాబు, కొట్టు పాషా, కొడారు రాంబాబు , అమర గాని లింగరాజు,షాకీర్, మైబెల్లి ,మాదాసు రాజు, రఫీ, ఉడుం నరసింహారావు, సిలివేరు నరసయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం పూర్తయ్యేదెన్నడూ..?

**మొదటి పేజీ తరువాయి**

వచ్చి ఎనిమిదో నెల జరుగుతున్నది. ఇంకా జాప్యం జరుగలేదని చెప్పారు. ఎప్పటిలోగా ఈ ప్రతిపాదనలు అమలు చేసి.. నియమిత రోజు ప్రకటించడం అవుతుందా? అంటే పరిశీలనలో ఉందని మంత్రి చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పేజీ నెంబర్ 28లో ఐటెమ్ నంబర్ 14లో టీఎస్ ఆర్టీసీ సిబ్బంది సంక్షేమం అని పెట్టారు. ఇందులో ఆర్టీసీ కార్మికులను, ప్రభుత్వ విలీన ప్రక్రియ పూర్తి చేసి రెండు పీఆర్సీల బకాయిలను వెంటనే చెల్లిస్తాం అని చెప్పారు. ఎనిమిది నెలల సమయం సరిపోదా?' అంటూ ప్రశ్నించారు

### ఆర్టీసీ సిబ్బంది పీఆర్సీలోకి వచ్చేదెప్పుడు..?

'వచ్చే పీఆర్సీ పరిధిలోకి ఆర్టీసీ కార్మికులను చేరుస్తాం. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు, సదుపాయాలు కల్పిస్తాం. ఆర్టీసీ బస్సులను ఆధునికకీరించి.. విస్తరిస్తాం. అధునాతమైన సౌకర్యాలతో కొత్త సర్వీసులను ప్రారంభిస్తాం. ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణకు అనుమతిస్తాం' అని మేనిఫెస్టోలో చెప్పారు. విషయాల్లోకి వెళ్లకుండా మంత్రిని సూటిగా ప్రశ్నించ దలచుకున్నాను. మంత్రి ఎప్పటిలోగా అపాయింటెడ్ డే ప్రకటిస్తారు ? ఏ రోజు నుంచి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారు ? పరిశీలనలో ఉంది.. చూస్తాం.. చేస్తామని కాలయాపన చేయడం కాదు. ఖచ్చితమైన తేదీని ఈ సభ ద్వారా ఆర్టీసీ కార్మికులకు చెప్పాలని మంత్రిని కోరుతున్న. యూనియన్ పునరుద్ధరిస్తామని మీరు హామీ ఇచ్చారు. యూనియన్ పునరుద్ధరణ ఎప్పటిలోగా చేస్తారు ? మాకున్న సమాచారం ఏందంటే ప్రభుత్వం నుంచి యూనియన్‌ను పునరుద్ధరించేది లేదని ఉత్తర్వులు ఇచ్చినట్లుగా మా దృష్టికి వచ్చింది. ఉత్తర్వులు ఇచ్చారా? లేదా? ఇవ్వకపోతే ఎప్పటిలోగా యూనియన్‌ను పునరుద్ధరిస్తారు' అంటూ నిలదీశారు.

### ఆ చెక్ నెక్లెస్ రోడ్ చేరేదెన్నడూ..?

'ఆర్టీసీలో చనిపోయిన కార్మికులకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో పిల్లలకు పర్మినెంట్ ఉద్యోగం ఇచ్చేవాళ్లం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ పర్మినెంట్ ఉద్యోగం అనే నిబంధన తీసివేసి.. మరో స్కీమ్‌ను పెట్టి కేవలం రూ.15వేల జీతం ఇచ్చి మూడేళ్లు పని చేస్తే అప్పుడు పర్మినెంట్ చేస్తామని చనిపోయిన కార్మికులకు మీ ప్రభుత్వం అన్యాయం చేసినమాట వాస్తవమా? ఇది ఎందుకు తెచ్చారు ? గత ప్రభుత్వంలాగా చనిపోయిన కార్మికుల పిల్లలకు వెంటనే రెగ్యులర్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి, మంత్రి నెక్లెస్ రోడ్‌లో మా ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చిన బస్సులు వస్తే జెండా ఊపారు సంతోషం. ప్రభుత్వం నిరంతర ప్రక్రియ. అయితే, జెండా ఊపిన సందర్భంగా కార్మికులకు రూ.300కోట్ల చెక్కును సీఎం చూపించారు. ఇగో కార్మికులకు పీఆర్సీ బకాయిలు విడుదల చేస్తామని చెక్కు చూపారు. పాపం మంత్రి సీఎం వెళ్లిపోయాక డమ్మీ చెక్కులు కార్మికులు ఇచ్చి ఫొటోలు దిగారు. ఈ చెక్కులు ఫిబ్రవరి 10, 2024 రోజున ఇచ్చారు. మనం ఇవాళ జూలై నెలలో ఉన్నాం. దాదాపు ఐదునెలలైనా నెక్లేస్‌రోడ్ నుంచి ఆ చెక్కు బస్ భవన్‌కు చేరలేదు. ఆ చెక్కు ఎప్పడు చేరుతుంది ? ఎప్పుడు ఇస్తరు చెప్పాలని కోరుతున్నా'నన్నారు.

# మీకు కేసీఆర్ అవసరం లేదు..మేం సరిపోతాం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర శాసనసభలో మంగళవారం కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై తీర్మానానికి సంబంధించి ప్రభుత్వం చర్చను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ పలు అంశాలపై స్పందించారు. అలాగే, సభకు కేసీఆర్ రాకపోవడంపై స్పందించారు. దీనికి కేటీఆర్ ధీటుగా బదులు ఇచ్చారు. కేసీఆర్ గురించి, మా పార్టీ గురించి మాట్లాడే మాటలకు ఒకే సమాధానం చెబుతున్నానన్నారు. ఇక్కడుండే నాయకుడి స్థాయికి మేం చాలని.. కేసీఆర్ అవసరం లేదన్నారు. ఆయన వచ్చినా రాకపోయినా తప్పకుండా సమాధానం చెప్పే సత్తా మాకుందని స్పష్టం చేశారు. మీ సత్తా కూడా తెలుసునని.. కేసీఆర్ అవసరం లేదని.. మీకు తాము సరిపోతామన్నారు. తమకు సమాధానం చెప్పాలన్నారు.

### తీర్మానం ఎక్కడుంది..?

తీర్మానమని చెప్పారని ఎక్కడ ఉందని ప్రశ్నించారు. సీఎం తీర్మానం ప్రవేశపెట్టామని చెప్పారని.. మీరు ప్రవేశపెట్టిన తీర్మానం ఏదీ? అంటూ మంత్రి శ్రీధర్‌బాబును ప్రశ్నించారు. తీర్మానం లేకుండా చర్చ ఎక్కడున్నది ? ఇది స్వల్పకాలిక చర్చనా? తీర్మానమా? ఏం పెడుతున్నరో కూడా తెలియకుండా సభను నడుపుతున్నారని విమర్శించారు. దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సభ్యుల అభిప్రాయాలను తీసుకొని ప్రవేశపెడుతామన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడారు. తాము పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపామని.. తీర్మానం ప్రవేశపెట్టే ముందు సంప్రదాయం ఏంటంటే.. అసలు ప్రభుత్వం ఏం చెప్పదలచుకున్నది ? ఏ అంశంపై చర్చ చేయదలచుకున్నది ? దానికి సంబంధించి ప్రతులు అందరికీ పంచాలి. ముఖ్యమంత్రి గతంలో మంత్రిగా పనిచేయలదని.. సభా వ్యవహారాలు అనుభవం లేకపోవచ్చన్నారు. శాసనసభ వ్యవహారాల మంత్రి సీనియర్ అని.. గతంలో శాసనసభ వ్యవహారాలు నిర్వహించారన్నారు. తాము చర్చలో పాల్గొంటామని.. బ్రహ్మాండంగా అభిప్రాయం చెబుతామన్నారు. ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లకుండా ఊడాలన్నారు. తాము సిన్సియర్‌గా చెబుతున్నామని తమ పార్టీ తరఫున సీఎం, శ్రీధర్‌బాబు ఇచ్చిన స్టేట్‌మెంట్ స్వాగతిస్తున్నామని.. మద్దతిస్తామన్నారు.

### పేమెంట్ కోటాలో సీఎం పదవి కొట్టేసినవ్ నేను అనొచ్చు..!

అయితే, దీనికి స్పందించిన సీఎం సభను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా మేనేజ్‌మెంట్ కోటా అనుకున్నానని.. అంతకంటే దారుణమంటూ అసందర్భ వ్యాఖ్యలు చేశారు. తాను జిల్లా పరిషత్, శాసన మండలి, శాసన సభ్యుడిగా, ఎంపీగా పని చేసిన.. ఇవాళ సీఎంగా పని చేస్తున్నానని.. స్వయంకృషి, కష్టపడి తెలుసుకొని అవగాహన కల్పించుకొని సభలోకి వచ్చాం. అయ్య, తాతపేరు చెప్పుకొని రాలేదన్నారు. సీఎం వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ.. ఓపిక లేక రన్నింగ్ కామెంట్రీ అవసరమా? అని ప్రశ్నించారు. తాను కూడా పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి పదవి కొట్టేసినవ్ అనొచ్చు.. మాట్లాడడం తాను కూడా మాట్లాడుతానన్నారు. అయ్యల పేర్లు చెప్పి పదవులు అంటే రాహుల్ గాంధీని అంటున్నడా? రాజీవ్ గాంధీని అంటున్నడా ? అనేది నాకు తెలియదన్నారు. అయ్యల పేర్లు, మేనేజ్‌మెంట్ కోటా అని సభా నాయకుడు మాట్లాడొచ్చా? అంటూ నిలదీశారు. స్పీకర్ తమ హక్కులను కాపాడాలన్నారు. వారు మాట్లాడినప్పుడు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉందన్నారు.

### చర్చను సంపూర్ణంగా స్వాగతిస్తున్నాం..

తాము ఇవాళ మేం స్పష్టంగా చెబుతున్నామని.. గవర్నమెంట్ ఏదైతే చర్చ ప్రారంభించిందో.. ఆ చర్చను స్వాగతిస్తున్నామన్నారు. వందశాతం సమర్థిస్తున్నాం అని చెబుతున్నామని.. ఈ బిజినెస్‌లో తీర్మానం అని ఇచ్చారని గుర్తు చేశారు. సబ్జెక్ట్‌పై చర్చ ఉంటే.. చర్చకు స్టేట్‌మెంట్ ఇవ్వాలని.. అప్పుడే సభ్యులు సిద్ధమవుతారన్నారు. మేం అధికార, ప్రతిపక్షంలో ఉన్నా ఏ పక్షంలో ఉన్నా మేం తెలంగాణ ప్రజల పక్షమని.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎందుకు సమర్థిస్తున్నాం. స్వాగతిస్తున్నాం అంటే.. తప్పకుండా విశాల ప్రయోజనాలు దృష్ట్యా మాత్రమేనన్నారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని.. కేంద్ర బడ్జెట్‌లో అన్యాయం జరిగింది కాబట్టి.. ప్రభుత్వం చర్చను పెట్టిందో సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని చెబుతున్నామన్నారు.

# కేటీఆర్ బర్త్ డే సందర్భంగా స్కూల్ పిల్లలకు బ్యాగులు, పెన్నులు పంపిణీ



**అక్షరవిజేత కోదాడ :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బర్త్ డే సందర్భంగా బుధవారం కోమరబంద లోని తెలంగాణ ఉద్యమకారుడు మామిడి రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెనులు,పెన్సిల్ పంపిణీ చేశారు. అనంతరం సెంటర్లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు.స్కూల్లో పాఠాలు చెప్పే టీచర్స్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఉన్నత శిఖరాలవైపు అడుగులు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలను ఏకం చేసి ఉద్యమం నడిపిన నేత అని గుర్తు చేశారు.పది సంవత్సరాల పాలనలో తనదైన శైలిలో పాలన చేశారని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా ఐటీ రంగం డెవెలెప్మెంట్ కావడానికి కేటీఆర్ కృషి ఎంతో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పైడిమర్రి వెంకటేశ్వర్లు, చాటు మురళి,షేక్ నాగులు, వీరబాబు, సీతయ్య,బొల్లం ఉపేందర్,రాయపూడి గోపయ్య వెంకటయ్య,అఖిల్,కార్తిక్,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**అక్షరవిజేత కోదాడ :** కాంగ్రెస్ తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.బుధవారం హైదారాబాద్ లోని ఆమె నివాసంలో కోదాడ బీఎస్పీ మాజీ నియోజక వర్గ అధ్యక్షుడు కంభంపాటి శ్రావణ్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కన్వీనర్ యాతాకుల ప్రమోద్ కుమార్,నడిగూడెం మండల అధ్యక్షులు బుతుకూరి వెంకట్ రెడ్డి,సొసైటీ చైర్మన్ కొల్లు రామారావు,రంగారెడ్డి జిల్లా కన్వీనర్ నాగేళ్ళ శ్రీ రామ్ తదితరులు పాల్గొన్నారు.



# టాస్క్ శిక్షణ తో విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ నైపుణ్యాల అభివృద్ధి

**-కిట్స్ లో బిటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు టాస్క్ శిక్షణా తరగతులు ప్రారంభం**



**అక్షరవిజేత కోదాడ :** టాస్క్ శిక్షణ తో విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ నైపుణ్యాల అభివృద్ధి జరుగుతుందని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకడమిక్ అడ్వాయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు లు అన్నారు.బుధవారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు టాస్క్ శిక్షణా తరగతులు ప్రారంభించి మాట్లాడారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు ఈ సామర్థ్యాలు ఎంతో కీలకం అన్నారు.ఉన్నత సంస్థ ల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఈ శిక్షణ ఎంతో దోహద పడుతుం దన్నారు.కలశాల డైరెక్టర్ సిహెచ్ డానాగార్జున రావు మాట్లాడుతూ మూడు రోజుల పాటు కళాశాల యాజమాన్యం విద్యార్థులకు కల్పిస్తున్న టాస్క్ శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.టాస్క్ ట్రైనర్ సతీష్ ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా. సిహెచ్ నాగార్జున్ రావు అలాగే ఏఓ కృష్ణారావు ,హెచ్ ఓడీ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ఎంపీ లేకపోవడంతో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**-కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి గుండు సున్నా..**

**-కాంగ్రెస్ బిజెపిలో గెలిపించినా ఫలితం శూన్యం**

**-టిఆర్ఎస్ తోనే సమున్నతాభివృద్ధి**



**అక్షరవిజేత కోదాడ :** పార్లమెంటులో టిఆర్ఎస్ పార్టీ ఎంపీలు లేకపోవడం వల్లనే కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్రస్థాయిలో అన్యాయం జరిగిందని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పచ్చిపాల వేణు యాదవ్ స్పష్టం చేశారు బుధవారం కోదాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ టిఆర్ఎస్ పాలన హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో ఎంపీలు పార్లమెంటులో మాట్లాడి హక్కులు సాధించుకున్నారని పేర్కొన్నారు.. అయితే ఇప్పుడు బిజెపి కాంగ్రెస్ కలసి 16 ఎంపీలు ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మన రాష్ట్రానికి ఒక పైసా కూడా విడుదల చేయకపోవడం కాంగ్రెస్ బిజెపి ఎంపీల అసమర్ధతను తెలియజేస్తుందన్నారు... సంకీర్తన ప్రభుత్వాలలో ప్రాంతీయ పార్టీల మద్దతు తప్పనిసరిగా అవసరమవుతుందని గత లోక్సభ ఎన్నికల్లో ఉద్యమ నేత కేసిఆర్ పదేపదే ప్రజలకు వివరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు, భవిష్యత్తులోనైనా టిఆర్ఎస్ తోనే రాష్ట్ర హక్కుల సాధ్యమని ప్రజల భావిస్తున్నారని పేర్కొన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిందని అయితే ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు ఈ అంశాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు... ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి పోరాట నిర్వహిస్తామన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై కక్ష చూపించారు

## -తాజా మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు



**అక్షరవిజేత కోదాడ :** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం "తెలంగాణ పట్ల పూర్తి వివక్షను ప్రదర్శించారు. కక్ష పూరితంగా వ్యవహరించారు. అని బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించారు. ఈ రకంగా కక్ష పూరితంగా వ్యవహరించడం చరిత్రలో ఎప్పుడూ జరగలేదు" అని ఆందోళన వ్యక్తం చేశారు.

"వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని కేంద్రం భావిస్తున్నట్టు తాజా వైఖరిని బట్టి స్పష్టమవుతోంది. తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని స్వయంగా మూడుసార్లు ప్రధానమంత్రి గారిని కలిసిన. వివక్ష లేని, వివాదాలు లేని, కేంద్రం, రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కలిగి అభివృద్ధికి సహకరించాలని కోరానా. కానీ బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారు" అన్నారు.

విభజన చట్టంలో పొందుపరిచిన మేరకు ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించినప్పుడు అదే చట్టంలో పేర్కొన్న తెలంగాణ అంశాలపై ఎందుకు వివక్ష చూపించారు ఎందుకు నిధులు కేటాయించలేదు? దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష ప్రదర్శిస్తోంది. అని అన్నారు. తెలంగాణకు ప్రధానంగా బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజిపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీకి నిధులు, ఐఐఎం ఏర్పాటు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు నిధులు, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, వరంగల్ ఎయిర్‌పోర్ట్, మరుగున పడిన ఐటీఐఆర్ ప్రాజెక్టు పునరుద్ధరణ, రైతులకు ప్రత్యేక కార్యాచరణ, వైద్య ఆరోగ్యం, విద్య, ఉపాధి కల్పనలో తెలంగాణకు ఏవీ ఇవ్వలేదన్నారు.

ప్రతి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటు చేయాలని సంకల్పించిన నేపథ్యంలో తెలంగాణలో ఐఐఎం ఏర్పాటు చేయాలని స్వయంగా ప్రధానమంత్రి గారిని కలిసి విజ్ఞప్తి చేసిన కానీ తెలంగాణకు ఐఐఎం ఎందుకు ఇవ్వరు ఎందుకింత వివక్షఅంటూ నిరసన వ్యక్తం చేశారు.

# డిగ్రీ ఫలితాలలో త్రివేణి డిగ్రీ కళాశాల హవా!

## -త్రివేణి విద్యా సంస్థ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి



**అక్షరవిజేత కోదాడ :** మహాత్మా గాంధీ యూనివర్సిటీ మంగళవారం ప్రకటించిన సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో కోదాడ త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్ధులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మంచి ఫలితాలు సాధించారు. కళాశాలకు చెందిన ఆర్ .భాగ్యలక్ష్మి రెండవ సెమిస్టర్ లో 10/10 జిపిఏ గ్రేడ్ , నాలుగో సెమిస్టర్ లో ఎం.డి దానిష్ ఉజ్మా 9.88, ఆరో సెమిస్టర్ లో దొంగరి స్వస్తిత 9.52, కొండా ప్రసన్న 9.48 జిపిఏ గ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా త్రివేణి డిగ్రీ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి విద్యార్ధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# టాటా బిల్డింగ్ ఇండియా ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



**అక్షరవిజేత చిగురుమామిడి :** చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో టాటా బిల్డింగ్ ఇండియా వారి ఆధ్వర్యంలో రోల్ ఆఫ్ యూత్ ఇన్ బిల్డింగ్ ఏ స్మార్ట్ ఇండియా అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు.పోటీల్లో గెలుపొందిన సీనియర్స్ విభాగంలో ఫస్ట్ కొండబత్తిని సమన్విత, సెకండ్ సాత్విక, థర్డ్ జశ్వద.జూనియర్ విభాగంలో ఫస్ట్ కొండబత్తిని సాక్షిత సెకండ్ యామిని, థర్డ్ సాహిత్య గెలుపొందారు.వారికి గోల్డ్, సిల్వర్, బ్రాంగ్ మెడల్స్ తో పాటు మెమొంటోలు అందజేశారు.ఈ కార్య క్రమంలో ప్రధానో పాధ్యాయులు లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, టాటా బిల్డింగ్ ఇండియా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి మండల కేంద్రంలో ఘనంగా జెఎస్ఆర్ జన్మదిన వేడుకలు



**అక్షరవిజేత చిగురుమామిడి :** చిగురుమామిడి మండల కేంద్రం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,హుస్నాబాద్ నియోజవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.బీజేపీ నాయకులు కార్యకర్తలు బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్థానిక పాఠశాలలో పిల్లలకు పలకలు పెన్నులు పంపిణీ చేశారు ప్రభుత్వ ఆసుపత్రి లో పేషంట్స్ కి బ్రెడ్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహేందర్,హరీష్, డా.శ్రీనివాస్,అనిల్ రాజేందర్,రాకేష్,ప్రశాంత్, రజినీకాంత్,వర ప్రసాద్,కళ్యాణ్,ఉదయ్,ప్రతినవ్, రాజేష్,ఈశ్వర్,బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటీలు,రైతు రుణమాఫీ సక్రమంగా అమలు చేయలేకనే కేంద్ర బడ్జెట్ పై విమర్శలు

## -బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**అక్షరవిజేత,చిగురుమామిడి :** బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు మొండి చెయ్యి చూపారని రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం సమంజసం కాదని, గత బిఆర్ఎస్ కెసిఆర్ కేంద్రం ఏమిచ్చిందని వ్యాఖ్యానించినట్టుగానే నేడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారనీ, కేంద్రంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.బుధవారం బిజెపి



చిగురుమామిడి మండల కార్యవర్గ సమావేశం మండల అద్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ముదిమాణిక్యం లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టిందన్నారు. బడ్జెట్లో వివిధ రంగాలకు కేటాయించిన పద్దులతో దేశ ముఖచిత్రం మరింతగా మారిపోయి, ప్రపంచంలోనే బలమైన 3వ ఆర్థిక దేశంగా అవతరించే అవకాశం ఉందన్నారు. దీన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయని అందుకే బడ్జెట్ పై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ముఖ్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫి అంశాలను పక్కదారి పట్టించడానికి బడ్జెట్ పై పనికిమాలిన ఆరోపణలు చేస్తుందన్నారు. బడ్జెట్లో వివిధ రంగాలకు కేటాయించిన పద్దులతో తెలంగాణకు మేలు జరిగే అవకాశం ఉన్న రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్ర రాజధాని చుట్టూ ఆర్.ఆర్.ఆర్ నిర్మాణానికి వేలకోట్ల రూపాయలు , విలువైన కంటోన్మెంట్ భూముల అప్పగింత, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసం వెచ్చిస్తున్న కేంద్ర ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు అందిస్తు సహకారం అందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞత లేదన్నారు.నేడు తన స్వార్ధ రాజకీయాల కోసం కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందాన్నరు నాడు కెసిఆర్ అవలంబించిన విధానాలను నేడు రేవంత్ రెడ్డి అవలంబిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజలను రెచ్చగొట్టడానికి, రాజకీయాల కోసం కేంద్ర ప్రభుత్వంను బద్నాం చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తే గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళీ మనోహర్, బీజేపీ నాయకులు అచ్చ రవీందర్,ముంజ చంద్రయ్య , గర్దాస్ సతీష్ ,కంది శంకర్,గునుకుల మధుసూదన్ రెడ్డి,కాశవేని రమేష్ ,రఘు,ముత్తయ్య, పోచయ్య ,సంపత్, పడాల శ్రీనివాస్,బీమార లక్ష్మణ్, కొంకటి లక్ష్మణ్, మదుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి నాయకులు తాండ్ర వినోద్ రావు జన్మదిన వేడుకలు



**అక్షరవిజేత తల్లాడ:** ఖమ్మం జిల్లా తల్లాడ పట్టణంలో బుధవారం బిజెపి ఖమ్మం జిల్లా పార్లమెంట్ నాయకులు వినోద్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు ఆధ్వర్యంలో బిజెపి నాయకురాలు ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి సమక్షంలో కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ప్రజానీకానికి పంపిణీ చేశారు. అనంతరం ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి మాట్లాడుతూ తాండ్ర వినోద రావు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రజా సంక్షేమ కోసం పని చేసే వ్యక్తి ప్రజాసంక్షేమ దైవంగా రాజకీయాలకు అతీతంగా పనిచేసే వ్యక్తి అని కొనియాడారు. మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ మధ్యతరగతి ప్రజలకు అన్ని వర్గాలకు ఎంతో ఉపయోగంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, ఎంపీటీసీ తిరుమల దేవి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, జిల్లా కిషన్ మోర్చా నాయకులు బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శి సభ్యులు గాదే కృష్ణారావు, రాయల రమేష్,మండల నాయకులు సంగీతం సాయిచంద్, తమ్మిశెట్టి కృష్ణ, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు, చల్లా నరసింహారావు, మహేశ్వర్ రెడ్డి, యువమోర్చా ఎల్లంకి సుధాకర్, మండల యువజన నాయకులు చల్లా రాము, సాయి, స్టాలిన్,నరసింహారావు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వాటర్ ట్యాంకర్ ను ప్రారంభించిన ఎస్సై



**అక్షరవిజేత తల్లాడ:** ఇటీవల మృతి చెందిన దగ్గుల కృష్ణవేణి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు దగ్గుల అప్పిరెడ్డి లక్ష్మి కుమారి దంపతుల ఆధ్వర్యంలో తల్లాడలో బుధవారం ఉచిత వాటర్ ట్యాంక్ సేవలను తల్లాడ ఎస్సై బి కొండలరావు ప్రారంభించారు. వివాహ, శుభకార్యములకు తల్లాడ ప్రజలు ఈ వాటర్ ట్యాంక్ ను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దగ్గుల కృష్ణవేణి జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతి రెడ్డి. దగ్గుల శ్రీనివాసరెడ్డి, అప్పి రెడ్డి, శివారెడ్డి, నర్సిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, అమూల్య ,కాంతారెడ్డి,ప్రభాకర్ రెడ్డి, భద్రారెడ్డి, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, రేగళ్ల పుల్లారెడ్డి, వజ్రాల వెంకటసుబ్బమ్మ, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ తో కూడిన విద్య

# మంచి భవిష్యత్తుకు పునాది

## కాంగ్రెస్ యువనేత రాకేష్ షెట్కార్..



అక్షరవిజేత, నారాయణఖేడ్: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య మంచి భవిష్యత్తుకు పునాది వేస్తుందని జహీరాబాద్ ఎంపీ తనయుడు రాకేష్ షెట్కార్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట కేంద్రంలోని సంస్కార్ విద్యాలయంలో రెండు సంవత్సరాల క్రితం ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన గో0డ్లె పాండు తండ్రి కృష్ణ అనే విద్యార్థికి ఆర్థిక సాయం గా స్కూల్ ఫీజు తో పాటు విద్యను అభ్యసించడానికి కావలసిన పుస్తకాలను అందించాడు. పాండు కుటుంబానికి భవిష్యత్తులో నైతికంగా ఆర్థికంగా ఆదుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్, పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి, జైపాల్ గౌడ్, మహేష్ గౌడ్ పాఠశాల కరస్పాండెంట్ సీతారామరావు దేశ్పాండే లు పాల్గొన్నారు..



# బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి

### -కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్



అక్షరవిజేత తల్లాడ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయి ంచకుండా మొండిచేయి చూపెట్టారని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల యువజన అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ పై ఆయన బుధవారం తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్ డి ఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. సామాన్య ప్రజలకు కనీసం వసతులకు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. తెలుగు రాష్ట్రాలకు నిధులు కేటాయించాల్సిన ప్రభుత్వం, ఒక రాష్ట్రానికి కేటాయించి, మరొక రాష్ట్రానికి రిక్తహస్తం చూపడం దారుణమన్నారు. బిజెపి నాయకులు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ వైఖరిపై నోరు మెదపాలని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోతే తన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని కిరణ్ హెచ్చరించారు.

# చినుకు పడితే చిత్తడే

### -ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలి

### -ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్





అక్షరవిజేత చెన్నారావుపేట : నర్సంపేట డివిజన్ చెన్నారావుపేట మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధి పరచాలని. ఏ ఐ ఎఫ్ డీ ఎస్. (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) ఆధ్వర్యంలో చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు సందర్భంగా వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభి వృద్ధి పరచాలని ,అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వ విద్యా విధానాన్ని కాపాడాలని అన్నారు.గ్రౌండ్ వాటర్ తో బురదతో నిండి పోతున్నాయని విద్యార్థులు నడవలేని పరిస్థితి ఏర్పడుతున్నది అని అన్నారు. వర్షం వరద మొత్తం స్కూల్లోకి రావడం ద్వారా స్కూల్ మొత్తం చెరువు లఉంది అన్నారు, పచ్చటి గడ్డి బురద తో నిండిపోతున్నా ది విద్యార్థులు ఆడుకోవడానికి కనీసం ప్లే గ్రౌండ్ లేకుండా పోతున్నది స్కూల్లో చదువుకునే విద్యార్థులు చాలా ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాఠశాలను అభివృద్ధి పరచాలని ఈ గ్రౌండ్ ను విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చే విధంగా విద్యాశాఖ అధికారులు మండల ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్రం బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### - కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లు వెంటనే రాజీనామా చేయాలి

### - ఎస్సీసెల్ మండల అధ్యక్షులు రవి



అక్షరవిజేత ములకలపల్లి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం లో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి రవి మాట్లాడుతూ, కేంద్రంలో మోడీ అధికారంలోకివచ్చినప్పటి నుంచీ తెలంగాణకు బడ్జెట్లో అన్యాయమే జరుగుతుందని.సమైక్య రాష్ట్రంలో అభివృద్ధిలోఅన్యాయం, వివక్షలను సహిం చలేకనే తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకుని.. ప్రత్యేకతెలంగాణ రాష్ట్రంఏర్పడిందని మోడీ అధి కారంలోకి వచ్చిన పదేళ్లకాలంలోఅదేవివక్ష కొనసాగిస్తున్నారని.కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మధుయాష్కి గౌడ్ స్పందిస్తూ.. నీళ్లు, నిధులు, నియామకాల విషయం లో అన్యాయాలపై తెలం గాణ సమాజం పోరాడిం దని.. తెలంగాణ ఏర్పడిన తర్వాత దురదృష్టవశాత్తు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తెలంగాణకు నీళ్లు, నిధులు ప్రాజెక్టుల కేటాయింపులలో తీరని అన్యా యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి సహాయం చేసి ఆదుకోవాల్సిన కేంద్రం. తెలంగాణ పట్ల కక్షపూరితంగా వ్యవహరి స్తుందని విమర్శించారు.కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపించారని విమర్శించారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపిస్తే, ప్రజలకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ గుండు సున్నేనా,అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇచ్చి, మిగతా రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సమంజసం కాదన్నారు.మరీ ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీల పాలిత రాష్ట్రాల పట్ల బడ్జెట్లో తీవ్ర వివక్ష కనిపించిందన్నారు. దేశమంటే కొన్ని రాష్ట్రాల అభివృద్ధి మాత్రమే కాదని, అన్ని రాష్ట్రాలు అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్న విషయాన్ని మర్చిపోవద్దని సూచించారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేకంగా రూపాయి కూడా కేటాయించకపోవడం విడ్డూరమన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బిజెపి ఎంపీలు తెలంగాణ ప్రజలకు ఏమొహం పెట్టుకొని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తెలంగాణ పట్ల మోడీ ప్రభుత్వ వివక్ష ఎంత ఉందో ప్రజలు ఈ సందర్భంగా గమనించాలని సూచిం చారు. బిజెపి ఎంపీలను ప్రజలు నిలదీయాలని సూచించారు. తెలంగాణలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా, కొత్త రైల్వే లైన్లు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఐ టి ఐ ఆర్ ప్రాజెక్టు ల ఊసే లేదన్నారు.తెలంగాణ అభివృద్ధి చెందుతుంది అంటే.. స్వశక్తితోనేనని పేర్కొన్నారు. రూ. 2లక్షల రుణమాఫీ, ఇతర సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణలో దేశంలోనే నెంబర్ వన్ గా నిలుస్తూ, అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్న తెలంగాణను చూసి మోడీ ప్రభుత్వానికి కంటగింపుగా మారిందని విమర్శించారు.

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



అక్షరవిజేత నర్సంపేట : నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి , క్లస్టర్ బాధ్యులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, బిఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నుముద్దుల శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మా ప్రసాద్,ఎండి పాషా,దేవోజు తిరుమల సదానందం , సుందరగిరి క్రాంతి, సోషల్ మీడియా బాధ్యులు నల్ల రవీందర్, విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు దేవోజు హేమంత్, యూత్ నాయకులు కమల్ సందీప్, పాల్గొన్నారు.

### బాల్య మిత్రులు కొట్టం రవి

# కుటుంబానికి ఆర్థిక సహాయం



అక్షరవిజేత వీపనగండ్ల: వీపనగండ్ల మండల కేంద్రంలో బుధవారం నాడు బాల్యమిత్రుడు కొట్టం రవి అనారోగ్యంతో మరణించినందుకు తన స్నేహితులు అందరూ కలిసి కుటుంబానికి 23400 రూపాయలను ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా కిడ్నీల డయాసిస్ కోసం 38 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని వారు తెలిపారు. అదే విధంగా బాల్య స్నేహితులు ఎవరైనా ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే ప్రతి ఒక్క స్నేహితుని ఆదుకోవడానికి మిగతా స్నేహితులం అందరం సిద్ధంగా ఉన్నామని వారు చెప్పుకొచ్చారు. ఆపదలో ఉండే స్నేహితుల కోసం స్నేహబంధం ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ తిరుపతయ్య,విజయ్,బాలకృష్ణ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానిపై అనుచిత పోస్ట్ కు ఫిర్యాదు



అక్షరవిజేత మల్యాల కొండగట్టు :భారత ప్రధాని నరేంద్ర మోడీ పైన మొబైల్లో అనుచిత వ్యాఖ్యలు స్టేటస్ పెట్టినందుకు రామన్నపేట గ్రామానికి చెందిన తీపిరెడ్డి కిషన్ రెడ్డి పైన మండల భారతీయ జనతా పార్టీ నాయకులు బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు





అక్షరవిజేత మల్యాల కొండగట్టు : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ వద్ద బుధవారం కేక్ కట్ చేసి మొక్కలు నాటి ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మధుసూదనారావు,మాజీ మండల కో అప్షన్ అజారుద్దీన్,కోటేశ్వరరావు,దశరథం,సావుల దేవరాజం,కొంక నర్షయ్య,జున్ను సురేష్,సంజీవ్ త్రినాత్,తాటిపాముల రాజేందర్,తిరుపతిగౌడ్,సాంగ సత్యం,నర్సింహారెడ్డి,గుడిసె రవి,చిన్న బుజ్జయ్య రంజిత్ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంది

అక్షరవిజేత కాగజ్ నగర్ ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డీనేటర్ గోలెం వెంకటేశం అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కాగజ్ నగర్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కావాలనే బురద చల్లుతూ రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాలు, పట్టణాల ఎంతో అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు.



# నిశేధిత గంజాయి స్వాధీనం.. ఒకరిపై కేసు నమోదు





అక్షరవిజేత కాగజ్ నగర్ ప్రతినిధి : కాగజ్ నగర్ మండలం ఈస్గాంమ్లో గంజాయిని విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు విలేజ్ నెం 8 లో దాడులు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ వివరాల ప్రకారం.. ఈస్గామ్ కు చెందిన దిలీప్ కుమార్ మండల్ ఇంట్లో ప్రభుత్వ నిషేధిత గంజాయి 200 గ్రాములు లభ్యమయ్యాయి.

వాటి విలువ రూ. 6000/- ఉంటుందని, గంజాయిని, నిందితున్ని ఈస్గామ్ పోలీసు స్టేషన్ లో అప్పగించినట్లు సీఐ తెలిపారు.

# ఇది ప్రజా బడ్జెట్ కాదు.. రాజకీయ బడ్జెట్

**-బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం**

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**



అక్షరవిజేత భద్రాచలం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి, భద్రాచలం ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం విధానాలను ఖండిస్తూ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని. తెలంగాణతోపాటు భద్రాచలం ప్రాంతానికి కూడా తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.ఇది ప్రజా బడ్జెట్ కాదని, రాజకీయ బడ్జెట్ గా ఉందని విమర్శించారు. ఈ బడ్జెట్ దేశం మొత్తం కాకుండా బిజెపి ప్రభుత్వాన్ని కాపాడే నితీష్ కుమార్, చంద్రబాబు బడ్జెట్ గా ఉన్నదని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం అమలు వంశంలో తెలంగాణ మాట కూడా ఎత్తకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను విస్మరించటం దారుణమని అన్నారు. రైల్వే కారిడార్, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఇతర అంశాలపై కేంద్ర బడ్జెట్లో మాట్లాడకపోవడం తెలంగాణ పట్ల బీజేపీకి ఉన్న తీవ్ర నిర్లక్ష్య ధోరణి వ్యక్తమైందని విమర్శించారు. నిత్యం రాముని జపం చేసే బిజెపి కేంద్ర బడ్జెట్లో దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం ప్రాంత సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు రైల్వే లైన్ నిర్మాణం, ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంలో కలపాలనే ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను కేంద్ర బిజెపి విస్మరించిందని. ఈ ప్రాంతం పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణ నుండి ఎన్నికైన కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధులు సాధించడంలో విఫలం చెందారని తెలంగాణ ప్రజలకు వారు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. విద్యా ,వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగాలకు సరియైన కేటాయింపులు చేయకుండా కేవలం కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం కలిగించేలా ఈ బడ్జెట్ ఉందని ఆయన విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రం పట్ల బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజా సంఘాలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి, సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీ , పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు వై వెంకట రామారావు నాదెళ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, కుంజా శ్రీనివాస్, ఎన్ నాగరాజు, ఎస్ భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్ , గుడిపల్లి లక్ష్మణ్,బూర్గంపాడు పార్టీ మండల కార్యదర్శి భత్తుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, బి జె ఎల్ పి దాసు, అజయ్ కుమార్, డి .రామకృష్ణ, కనక శ్రీ, రాధా, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ లో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

## నేటి యువతరానికి కే.టీ.ఆర్ ఆదర్శం అర్కల కామేష్ రెడ్డి




అక్షరవిజేత మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గం మీర్ పెట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,ఆద్వర్యంలో ఘనంగా బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ జన్మదిన వేడుకలు “బాలపూర్ చౌరస్తా”లో కేక్ కట్టింగ్ చేసి పండ్ల, బిస్కెట్లు పంచారు, గత పది సంవత్సరాల్లో ఎన్నో పరిశ్రమలను తీసుకొచ్చి ఐ.టి పరిశ్రమలతో హైదరాబాద్ నగరాన్ని ఎంతో అభివృద్ది పథంలో దూసుకెళ్ళేల చేసిన విజనరీ లీడర్ ఎల్లప్పుడూ సంతోషంగా ,ఆయుః ఆరోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పెట్ మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి ,కార్పోరేటర్లు,కాంటేస్టేడ్ కార్పోరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు,బి.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులు,నాయకులు,వర్కింగ్ ప్రెసిడెంట్లు భూపెష్ గౌడ్, జనరల్ సెక్రెటరీ శ్రీను నాయక్, వైస్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి,, మహిళ అధ్యక్షురాలు సునీతా బాల్ రాజ్,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోకయుక్త అధికారులు వివాదంలో ఉన్న స్థల పరిశీలన...



అక్షరవిజేత కోదాడ : కోదాడ పట్టణంలోని ఉత్తమ పద్మావతి రెడ్డి నగర్ లోని వివాదంలో ఉన్న స్థలాన్ని లోకాయుక్త అధికారులు బుధవారం పరిశీలించారు.పట్టణానికి చెందిన వేమూరి శ్రీనివాసరావు 2022 సంవత్సరంలో లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. దీంతో వివాదంలో ఉన్న పట్టణంలోని ఉత్తమ పద్మవతి నగర్ లో గల 925 ,926 సర్వే నెంబర్లు గల స్థలాన్ని లోకాయుక్త స్పెషల్ అధికారి డైరెక్టర్ వెంకట్రావు, విద్యాసాగర్ ఇన్స్పెక్టర్లు పరిశీలించారు. 925 ,926 సర్వే నెంబర్లు గల ఎకరం స్థలంను అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసి. లే అవుట్ తీయకుండా ఎకరం భూమిని కబ్జా చేశాడని. దానిలో మాకు రావాల్సిన 26 కుంటల భూమి ఉన్నదని అంతేకాకుండా వెంచర్లో ప్లాట్లు అనేకమందికి అమ్మడం కూడా జరిగిందని అధికారులు రైతులకు న్యాయం చేయకుండా అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసే నాయకులకు వత్తాసు పలుకుతున్నారని వేమూరి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంచర్ యజమానులు బుడిగం నరేష్ మాట్లాడుతూ మేము స్థలాన్ని కొన్నామని 2018 లోనే వేమూరి శ్రీనివాసరావు, వేమూరు రమేష్ తండ్రి సత్యమయ్య వద్ద నుంచి 52 కుంటలు కొనుగోలు చేయడం జరిగింది. అందులోని 26 కుంటలు రిజిస్ట్రీ చేశారు ఇంకా 26 కుంటలు రిజిస్టర్ చేయాల్సి ఉండంగా అది చెయ్యకపోగా చేసిన 26 కుంటల భూమిని ని అక్రమంగా పౌతీ చేసుకున్నారు ఏమిటి ఇలాగా చేసుకున్నారు. అనగా దుర్భాషలు మాట్లాడుతూ బెదిరిస్తూ వేధింపులకు గురి చేస్తూ ఉన్నారని వాపోయారు . వారి వెంట ఆర్డిఓ సూర్యనారాయణ,



# కేటీఆర్ బర్త్‌డే.. 100 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు అందజేత



**అక్షరవిజేత హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన పుట్టిన రోజు సందర్భంగా గొప్ప మనసు చాటుకున్నారు. హైదరాబాద్ స్టేట్ హెూం విద్యార్థినుల సమక్షంలో కేటీఆర్ తన బర్త్ డే వేడుకలను జరుపుకున్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో స్టేట్ హెూంలోని 100 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు కేటీఆర్. దీంతో విద్యార్థినులంతా సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఆత్మహత్య చేసుకున్న 13 మంది నేత కార్మికుల కుటుంబాలకు కూడా కేటీఆర్ ఆర్థిక సాయం అందజేశారు.

హైదరాబాద్ స్టేట్ హెూం విద్యార్థినులతో నిర్వహించిన బర్త్ డే వేడుకల్లో కేటీఆర్, ఆయన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షు, కూతురు అలేఖ్యతో పాటు స్టేట్ హెూం సిబ్బంది పాల్గొన్నారు. ఇక విద్యార్థినులంతా కేటీఆర్‌కు బర్త్ డే విషెష్ చెప్పారు. ల్యాప్‌టాప్‌లు అందించినందుకు కేటీఆర్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ల్యాప్‌టాప్‌లు అందుకున్న అమ్మాయిల ముఖంలో సంతోషం వెలిగిపోయింది.

2020 లో కరోనా సమయంలో కేటీఆర్ తన బర్త్ డే వేడుకలను ఇతరులకు సాయం చేసే విధంగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. అప్పుడే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తనతో పాటు తన శ్రేయోభిలాషులు, అభిమానులు, పార్టీ నేతలు, కార్యకర్తలను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

గత ఐదేళ్లలో పలు అంబులెన్స్ లతో 6,000 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా టాబ్లెట్ పరికరాలను అందజేశారు. 1400 మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటర్లను అందించినట్లు కేటీఆర్ తెలిపారు. గత ఏడాది తన జన్మదినం సందర్భంగానే స్టేట్ హెూమ్ విద్యార్థులకు లాప్ టాప్ లు ఇవ్వాలని నిర్ణయించుకున్నానని కానీ ఎన్నికల వలన అది సాధ్యం కాలేదని అన్నారు. గతేడాది ఇచ్చిన హామీ ఈ ఏడాది నెరవేర్చినట్లు కేటీఆర్ చెప్పారు. ఐదేళ్లు తాను చేస్తున్న ఈ కార్యక్రమం ఎంతో సంతృప్తినిస్తుందని కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. పెద్దలు చెప్పిన్నట్లు పుట్టుక మరణం మాత్రమే నిజమని మధ్యలో మిగిలినదంతా నిజమో? అబద్ధమో? తెలియని పరిస్థితి ఉంటుందని అన్నారు. అందుకే జీవితంలో మనసుకి సంతృప్తినిచ్చే ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే తనకు ఎక్కువ సంతోషం లభిస్తుందన్నారు.

# కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రవేశపెట్టిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం




**అక్షరవిజేత హైదరాబాద్ :** 'కేంద్ర బడ్జెట్'పై తీర్మానానికి బుధవారం తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. 'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ తీర్మానాన్ని అసెంబ్లీ ముందు పెట్టారు. అన్ని పార్టీలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను తెలిపాయి. బీఆర్ఎస్ పార్టీ ఈ తీర్మానానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

కేవలం బీజేపీ మాత్రమే ఈ తీర్మానాన్ని వ్యతిరేకించింది. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. కాగా కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, తెలంగాణపట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని తీర్మానంలో పేర్కొన్నారు. అంతేగాక బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఈ తీర్మానం ద్వారా శాసనసభ కోరింది. అనంతరం సభను రేపటికి వాయిదా వేశారు.

# తుంగభద్రకు భారీగా వరద తాకిడి.. ఏకంగా 10 గేట్లు ఎత్తిన అధికారులు



**అక్షరవిజేత హైదరాబాద్ :** ఎగువన ఎడతెరపిలేని వర్షాల కారణంగా కర్ణాటకలోని తుంగభద్ర జలాశయానికి భారీగా వరద వస్తోంది. దాంతో అధికారులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 10 గేట్లను ఎత్తారు. ఎగువ నుంచి భారీగా వరద పరవళ్లు తొక్కుతుండటంతో 10 గేట్లు ఎత్తి దిగువకు 18,686 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

ఇవాళ ఎగువ నుంచి తుంగభద్ర డ్యామ్‌కు 87,700 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. అవుట్ ఫ్లో 18,686 క్యూసెక్కులు దిగువకు ప్రవహిస్తోంది. ప్రస్తుతం డ్యామ్‌లో 98.961 టీఎంసీల నీరు నిల్వ ఉందని, 1631.28 అడుగుల మేర నీటి మట్టం ఉందని డ్యామ్ సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు. ఎగువ నుంచి మరింత వరద వచ్చే అవకాశం ఉందని ఆయన చెప్పారు. అవసరమైతే మరిన్ని గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తామని వెల్లడించారు.

తుంగభద్ర డ్యామ్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 100.788 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 98.961 శాతం టీఎంసీల నీరు నిలువ ఉన్నది. అదేవిధంగా డ్యామ్ పూర్తి నీటి మట్టం 1633 అడుగులు కాగా.. ఇప్పుడు ఆ నీటి మట్టం 1631.28 అడుగులకు చేరింది.

# పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 20 వేలు చెల్లించాలి




**అక్షరవిజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** వరదల వలన పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 20 వేల నష్టపరిహారం చెల్లించాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం శాసన సభలో వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించిన తర్వాత మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడుతూ ప్రాణహిత గోదావరి పరివాహక ప్రాంతం లోని జిల్లాల్లో వరద వలన నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ. 20వేలు చెల్లించాలన్నారు. అలాగే వరదల వలన కూలిపోయిన బ్రిడ్జ్ మరమత్తులు చేట్టాలన్నారు.

## కాగజ్ నగర్లో
# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన




**అక్షరవిజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** ఉన్నత విద్యను ప్రైవేటుపరం చేసి, కార్పొరేట్ ను ఊడిగం చేసేందుకే ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారని ఎస్ఎఫ్ఐ నాయకులు మండిపడ్డారు. బుధవారం కొమురం భీం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కార్యదర్శి సాయికృష్ణ మాట్లాడుతూ. కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రవేశ పెట్టిన బడ్జెట్ విద్యారంగానికి మొండి చెయ్యి చూపిందని ఆగ్రహించారు. కనీస నిధులు కూడా కేటాయించలేదని విమర్శించారు.

# గంధమల్ల ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో కేటాయించాలని విజ్ఞప్తి

### తీన్మార్ మల్లన్న ఫస్ట్ స్పీచ్



**అక్షరవిజేత హైదరాబాద్ :** తెలంగాణలో బడ్జెట్ సమావేశాలు వాడీ వేడిగా సాగుతున్నాయి. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఎలాంటి నిధులు కేటాయించకపోవటంపై శాసన సభలో సీరియస్ చర్చ జరుగుతుండగా.. రేపు తెలంగాణలో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఆయా రంగాలపై కేటాయింపుల గురించి మండలిలో సభ్యులు చర్చించారు. ఈ క్రమంలో ఇటీవలే నల్గొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ చర్చలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ హెూదాలో తొలిసారి మండలిలో అడుగుపెట్టిన తీన్మార్ మల్లన్న.. తన తొలి ప్రసంగాన్ని వినిపించారు. తనకు మాట్లాడే అవకాశాన్ని ఇచ్చినందుకు మండలి ఛైర్మన్ గుత్తు సుఖేందర్ రెడ్డికి మొదట ధన్యవాదాలు తెలిపిన తీన్మార్ మల్లన్న.. పలు విషయాలను ప్రస్తావించారు. మొదట.. గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు 1:50 నిష్పత్తిలోనే అభ్యర్థులను ఎంపిక చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసిందని.. అయితే ఈ రేషియోలో ఎక్కువగా బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతున్నదనే విషయం తన దృష్టికి వచ్చిందని వివరించారు. టాప్ ర్యాంకర్లను జనరల్ కేటగిరిలో కాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ కోటాలోకే తీసుకుంటున్నారని.. దీని ద్వారా ఎక్కువ మంది అణగారిన వారికి, మహిళలకు అన్యాయం జరుగుతున్నదన్న విషయం తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. దయచేసి యూపీఎస్సీ తరహాలో ఉండేలా ఎంపిక చేస్తే ఎక్కువ మంది బడుగు, బలహీన వర్గాల అభ్యర్థులకు న్యాయం జరుగుతుందని సర్కార్ దష్టికి తీన్మార్ మల్లన్న తీసుకెళ్లారు. ఆ తర్వాత గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం గురించి కూడా మల్లన్న మాట్లాడారు. గంధమల్ల రిజర్వాయర్ అంశం సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉందని మల్లన్న తెలిపారు. అది తన సొంత మండలంలో ఉన్న ప్రతిపాదిత రిజర్వాయర్ అని తెలిపారు. గత కొంత కాలంగా భూసేకరణ విషయంలో సమస్యలున్నాయని చెప్తూ వస్తున్నారని చెప్పారు. అదే కాకుండా.. 9 టీఎంసీలు, ఆ తర్వాత 4 టీఎంసీలు.. అనంతరం ఒకటిన్నర టీఎంసీలంటూ.. పదే పదే మార్చుకుంటూ వస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఇలా.. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన అగ్రిమెంట్ పూర్తయి.. ఏడేళ్లు గడించిందని మల్లన్న తెలిపారు.

## మోడీ బడ్జెట్ : కార్పొరేట్ ఇమ్మిడియెట్ లాభాల పంట!

**మొదటిపేజీ తరువాయి**

'టైటాన్' షేర్లు దాదాపు 7% పెరిగాయి.
–టాటాకు చెందిన నగల వ్యాపారం తనిష్క్ స్టాక్ విలువలో వృద్ధిని సాధించింది.
– తనిష్క్ షేరు 6.63 శాతం పెరిగి రూ.3,468.15 వద్ద ముగిసింది.
– ట్రేడింగ్ సెషన్‌లో... బుధవారం తనిష్క్(టాటా) షేర్లు 7.30% పెరుగుదల నమోదైంది.
– మంగళవారం ఉదయం టైటాన్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2,88,757.16 కోట్లు –బుధవారం ఉదయం.. అంటే బడ్జెట్ అనంతరం.. ఈ విలువ రూ.3,07,897.56 కోట్లకు పెరిగింది.
– అంటే.. టాలా వాల్యుయేషన్ రూ.19,140.4 కోట్లు పెరిగిందన్న మాట.
సామాన్యులకు ఒరిగిందేంటి?
– బడ్జెట్ ప్రవేశ పెట్టి 24 గంటలు గడిచిన తర్వాత కూడా సామాన్యులకు ఊరట లభించలేదు.
– ఏ ధరలూ తగ్గలేదు. పైగా.. బంగారం ధర తగ్గిందని భావించినా.. రోజూ దానిని కొనుగోలు చేయలేరు కదా!

# మద్యంపై బాబు సంచలనం...

# ప్రస్తుతానికి సీఐడీ, అవసరమైతే ఈడీ!



**అక్షరవిజేత అమరావతి :** గత ప్రభుత్వ హయాంలో ఏపీ సీఐడీ పెర్ఫార్మెన్స్, తదనంతర పరిణామాల సంగతి తెలిసిందే. ఆ సంగతి అలా ఉంటే... తాజాగా ఏపీ సీఐడీకి ఓ పని అప్పగించారు బాబు! ఇందులో భాగంగా.. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అవును... గత ప్రభుత్వ హయాంలోని మద్యం పాలసీలపై తీవ్ర చర్చ జరిగిన సంగతి తెలిసిందే. క్వాలిటీ లేని మద్యం అని ఒకరంటే.. ఏమాత్రం పరిచయం లేని బ్రాండ్లు అని మరికొంతమంది కామెంట్ చే శారు. ఇక మద్యం దుకాణాల్లో ఆన్ లైన్ పేమెంట్ లేకపోవడంపైనా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కూటమి సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా... ఏపీలో మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామని.. మరీ లోతైన విచారణ అవసరమనుకుంటే ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కి సిఫార్సు చేస్తామని అన్నారు. తాజాగా అసెంబ్లీలో ఎక్సైజ్ శాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు ఈ సందర్భంగా ఈ విషయం వెల్లడించారు. ఇదే సమయంలో... మాజీ ముఖ్యమంత్రి జగన్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... నేరస్థులు రాజకీయాల్లో ఉంటే రాజకీయాలు నేరాలమయమవుతాయని.. ఇక నేరస్థుడే సీఎం అయితే ఏం జరుగుతుందో గత ఐదేళ్లలో చూశామని.. తాము విడుదల చేస్తోన్న శ్వేత పత్రాలు చూస్తే రాష్ట్రం ఎంత నష్టపోయిందో తెలుస్తుందని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా... "ప్రజలకు హామీ ఇచ్చామంటే అది అమలు చేసేదిగా ఉండాలి" అని నొక్కి చెప్పిన చంద్రబాబు.. మద్యం ధరలు పెంచుకుంటూ పోతే తాగేవాళ్లు తగ్గుతారని చెబుతూ ధరలు విపరీతంగా పెంచారు.. అయినప్పటికి మద్యం వినియోగం పెరిగిందే తప్ప తగ్గలేదని బాబు స్పష్టం చేశారు. అయినప్పటికీ ఏపీలో లిక్కర్ ఆదాయం తగ్గడం గమనార్హం అని తెలిపారు! ప్రధానంగా దేశమంతా దొరికే లిక్కర్ ఏపీలో దొరకకపోవడానికి కారణం... ఐదు టాప్ బ్రాండ్ల కంపెనీలను తరిమేశారని.. చెల్లింపులు ఆలస్యం చేయడం, ఆర్డర్లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో వేధించారని.. అనంతరం లోకల్ బ్రాండ్లు తీసుకొచ్చి షాపుల్లో విక్రయించారని బాబు అన్నారు. ఫలితంగా... ప్రభుత్వం ఏమి అమ్మితే అవే తాగే పరిస్థితికి తెచ్చారని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలని, సరైన పాలసీలు తీసుకురావాలని, పేదలకు అందుబాటు ధరల్లో మద్యం లభించే విధంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చంద్రబాబు తెలిపారు. ఈ విషయంలో ఎమ్మెల్యేల సహహాలూ సూచనలు స్వీకరిస్తామని సీఎం స్పష్టం చేశారు.

# నిధులు తెచ్చుడో .. క్యాబినెట్ చచ్చుడో !



**అక్షరవిజేత హైదరాబాద్ :** కేంద్రప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడంపై తెలంగాణ శాసనసభ సమావేశాల్లో కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీల మధ్య పోటా పోటీ చర్చ కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన సవాల్ కీలకంగా మారింది. 'కేంద్రం నుండి నిధులు సాధించడానికి ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద మంత్రి వర్గంతో ఆమరణ దీక్షకు కూర్చోవాలి.. వాళ్ల చుట్టు మేము కూర్చుని అండగా ఉంటాము. కేంద్రంతో కొట్లాడుదాం.. అందరం పోయి కూర్చుందాం అంతు చూద్దాం .. నిధులు తీసుకోద్దాం. నిధులు తెచ్చుడో. క్యాబినెట్ చచ్చుడో' తేల్చుకుందాం అని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పట్టుదల చూస్తే సంతోషంగా ఉందని, ఇటీవల రుణమాఫీ గురించి అడిగితే హరీష్ రావును, నిరుద్యోగుల గురించి అడిగితే నన్ను ఆమరణ దీక్ష చేయాలని సీఎం రేవంత్ అన్నాడని, అలాగే రాష్ట్రానికి నిధుల కోసం సీఎంతో పాటు క్యాబినెట్ ఢిల్లీలోని జంతర్ మంతర్ లో ఆమరణదీక్ష చేయాలని అన్నారు. దీనిపై స్పందించిన రేవంత్ ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దీక్షకు వస్తే నేను దీక్షకు సిద్ధమని, నిధులు వచ్చే వరకు దీక్ష చేద్దామని, తేది నిర్ణయిస్తే నేను వస్తానని రేవంత్ బదులివ్వడం విశేషం.

# కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ సెటైర్..

# హైదరాబాద్ వ్యాప్తంగా గాడిద గుడ్డు ఫ్లెక్సీలు..




**అక్షరవిజేత హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్–2024లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. "కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఏమిచ్చింది..? గాడిద గుడ్డు" అంటూ వినూత్న రీతిలో కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ 8ఎంపీ సీట్లు గెలిచిందని.. అయితే 8సీట్లు ఇచ్చిన రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో దక్కింది మాత్రం గాడిద గుడ్డు అంటూ బ్యానర్లపై పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. దీనిపై ఇప్పటికే తీవ్రస్థాయిలో చర్చ మొదలైంది. బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై బీజేపీపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

### సీఎం రేవంత్ రెడ్డి ఫైర్..

ఇప్పటికే ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సహా రాష్ట్ర ప్రతిపక్షాలు సైతం మోడీ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. తెలంగాణ అంటే మీకెందుకంత ద్వేషం అని నిప్పులు చెరుగుతున్నారు. తెలంగాణపై వివక్ష చూపించారని, మాపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధిస్తున్నట్లు కనిపిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ తెలంగాణకు వచ్చినప్పుడు స్వయంగా వెళ్లి స్వాగతం పలికి మరి పెద్దన్న పాత్ర పోషించమని అడిగానని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని చిన్నచూపు చూడడం సరికాదని మండిపడ్డారు. తాను మూడుసార్లు స్వయంగా ఢిల్లీకి వెళ్లి నిధులు ఇవ్వాలని మోడీని అడిగినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. తమ నేతలు సైతం 18సార్లు కేంద్ర పెద్దలను కలిశారని అయినా చివరికి అన్యాయమే జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో తెలంగాణ పదాన్నే నిషేధించారని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

### తెలంగాణ ప్రజలు గుర్తు రాలేదా?

కేంద్ర ప్రభుత్వ తీరుపై రాష్ట్ర కాంగ్రెస్ నేతలు గుర్రుగా ఉన్నారు. తెలంగాణపై ఎందుకంత చులకన భావం అంటూ మండిపడుతున్నారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో భాజపాకు ఆదరణ పెరిగిందని అలాంటప్పుడు నిధులు కేటాయించకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్‌తో సమానంగా 8ఎంపీ సీట్లు ఇచ్చినా మీకు సరిపోలేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విభజన హామీల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కి బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించారని, అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు కేటాయించారని చెప్పారు. మరి తెలంగాణ మీకు గుర్తు రాలేదా అంటూ కాంగ్రెస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పదేపదే తెలంగాణకు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రజలు గుర్తున్నారు కదా, మరి బడ్జెట్ కేటాయింపులు చేసేటప్పుడు ఆ ప్రజలు మీకు గుర్తు రాలేదా? అంటూ మోడీని ప్రశ్నిస్తున్నారు. మీరు చేసిన పనిని తెలంగాణ సమాజం గమనిస్తోందని కాంగ్రెస్ నేతలు హెచ్చరిస్తున్నారు.

## రాష్ట్రంలో మరో

# రెండు రోజులు వర్షాలు..

**మొదటిపేజీ తరువాయి**

లేదు. మరో రెండ్రోజులు పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తాజాగా హెచ్చరించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని చెప్పారు.

బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆసిఫాబాద్,మంచిర్యాల,జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్– భూపాలపల్లి, హనుమకొండ, ములుగు,కామారెడ్డి,సంగారెడ్డి, రాజన్న–సిరిసిల్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు కుమ్రంభీం–ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30– 40 కి.మీ వేగంతో కూడిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, జనగామ,కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీచేశారు.

భారీ ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని..జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు. పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరం అయితేనే బయటకు వెళ్లాలని.. చెట్ల కిందకు వెళ్లరాదని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్‌లో జూన్ 1 నుంచి బుధవారం వరకు రాష్ట్రంలో 238.9 మి.మీ వర్షపాతం నమోదైంది. జూలై సాధారణ వర్షపాతం 229.1 మి.మి ఉండగా, ఇప్పటి వరకు 238.9 మి.మీ వర్షపాతం నమోదైంది. గడిచిన 24 గంటల్లో కొమురంభీం–ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్‌లో అత్యధికంగా 10.02 సెం.మీ, కౌతాలలో 8.44 సెం.మీ, చింతలమానెపల్లి 8.37 సెం.మీ, సిర్పూర్ –టీలో 7.64 సెం.మీ, పెంచికల్‌పేట 6.14 సెం.మీ,దహేగాన్‌లో 4.66 సెం.మీ, ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ అర్బన్‌లో 6.46 సెం.మీ, బేలలో 4.57 సెం.మీ, ఇంద్రవెల్లిలో 4.56 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది.

# తెలంగాణపై కేంద్రం వివక్ష..

# 'నీతి ఆయోగ్'ను బహిష్కరిస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి**

చేశారు. 'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై పెట్టిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది.

అంతేగాక రాష్ట్రంపై కేంద్రం వైఖరిని నిరసిస్తూ ఈ నెల 27 జరగనున్న నీతి ఆయోగ్ సమావేశాన్ని కూడా బహిష్కరించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ హక్కులకు భంగం కలిగించిందని, నిధుల కేటాయింపులో రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా ఈ నెల 27న ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం జరగనుంది.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com